తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
తేదీ : 07.11.2016

Rc. No. 244/R & T/Rect.1/2016-6

# పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్‌సిటి సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (కమ్యునికేషన్స్) 15 పోస్టులు, అసిస్టెంట్ సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఫింగర్ ప్రింట్స్ బ్యూరో) 13పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం స్త్రీ పురుష అభ్యర్థుల నుంచి నోటిఫికేషన్ Rc. No. 244/R & T/ Rect.1/2016 తేదీ 24.08.2016న జారీ చేయడం జరిగింది. ఆన్‌లైన్ అప్లికేషన్ ఫారములు దాఖలు చేయడానికి చివరి తేదీ 25.09.2016 సాయంత్రం 5 గం. వరకు. ఈ పోస్టులకు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు ఉదయం 5గం.కు 13.10.2016 నుంచి 27.10.2016 వరకు మంగళగిరిలోని ఏ.పి.యస్.పి. 6వ బెటాలియన్‌లో జరిగింది

2. పై పోస్టులకు ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు (మహిళలకు మాత్రమే) 17.10.2016వ తేదీన ఉదయం 7గం. నుంచి ఏ.పి.యస్.పి. 6వ బెటాలియన్, మంగళగిరి (విజయవాడ)లో జరిగింది.

3. పై టెస్టుల్లో హాజరై, సర్టిఫికేట్ వెరిఫికేషనులో క్వాలిఫై అయిన అభ్యర్థుల వివరాలు:

ఎ. ఆన్‌లైన్ అప్లికేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు 13535

బి. పి.ఎం.టీ, పి.యి.టి, సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థులు 8348

సి. పి.ఎం.టి, పి.యి.టికు ఆబ్సెంట్ అయిన అభ్యర్థులు 5187

డి. సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు 7804, ఇందులో 4109 మంది అభ్యర్థులు యస్.ఐ.(కమ్యునికేషన్స్) పరీక్షకు మాత్రమే హాజరవుతారు. 1472 మంది అభ్యర్థులు కేవలం ఏ.యస్.ఐ. (ఫింగర్ ప్రింట్స్) పరీక్షకు మాత్రమే హాజరవుతారు. 2223 మంది అభ్యర్థులు రెండు రాతపరీక్షలకు హాజరవుతారు.

4. ఫైనల్ రాత పరీక్ష 19.11.2016 & 20.11.2016 తేదీల్లో జరుగుతుంది. రెండు పేపర్లు ఉంటాయి. అభ్యర్థులు అందరూ హాజరు కావలసిన పరీక్షలు 19.11.2016 తేదీ ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు, ఆ తర్వాత మధ్యాహ్నం 2.30గం. నుంచి 5.30 గం. వరకు జరుగుతాయి. 20.11.2016వ తేదీన యస్.ఐ. (కమ్యునికేషన్స్) పరీక్ష ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు జరుగుతుంది. ఏ.యస్.ఐ.(ఫింగర్ ప్రింట్స్) పరీక్ష మధ్యాహ్నం 2.30గం. నుంచి మధ్యాహ్నం 5.30గం. వరకు జరుగుతుంది. ఈ పరీక్షలన్నీ గుంటూరులో జరుగుతాయి.

5. అభ్యర్థులు తమ హాల్ టిక్కట్లను వెబ్‌సైట్ recruitment.appolice.gov.in నుంచి 10.11.2016 తేదీన లేదా ఆ తర్వాత డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టిక్కట్లు డౌన్‌లోడ్ చేయడంలో అభ్యర్థులెవరికైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్‌లైన్ నెం. 0884-2340535, 2356255 కు సంప్రదించవచ్చు లేదా apslrpb.pc@gmail.com కు మెయిల్ చేయవచ్చు

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్